KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

WE ARE HIRING!
+91 928 104 1008

Content Writers
District Reporters
Mandal Reporters
Advertising Executives
Constituency Reporters
Male & Female Reporters
APPLY NOW
Email Your Resume To:
krtv.md@gmail.com

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :62 | శనివారం , 01 ఫిబ్రవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## నేను కొడితే మామూలుగా ఉండదు..
# భూకంపం పుట్టాలి

VS

## గట్టిగా కొడతవా..
# సరిగ్గా నిలబడు చూద్దాం

- తాను ఎంత చెప్పినా ప్రజలు వినలేదు
- అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారు
- రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీశారు
- గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైంది
- రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం
- తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారు
- భూముల ధరలు అమాంతం పడిపోయాయి
- ప్రాజెక్టులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి
- మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేశారు
- అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసింది
- ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత
- కాంగ్రెస్ వాళ్లు కనిపిస్తే.. ప్రజలు కొట్టేటట్టు ఉన్నారు
- ఫిబ్రవరి చివరిలో భారీ బహిరంగ సభ



హైదరాబాద్,31 జనవరి (క్రాంతిన్యూస్ ): బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం తన అలవాటన్నారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

2లో

## రేవంత్ ఘాటు కౌంటర్!

హైదరాబాద్,31జనవరి(క్రాంతిన్యూస్ ): మాజీ సీఎం కేసీఆర్ చెల్లని వెయ్యి రూపాయల నోటు లాంటి వాడని .. సీఎం రేవంత్ విమర్శించారు. షాద్ నగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఉదయం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. కేసీఆర్ గట్టిగా కొడున్నానని అంటున్నారని .. సరిగ్గా నిలబడగలరా అని రేవంత్ ఎద్దేవా చేశారు. ఫామ్ హౌస్ కే పరిమితమైన ఆయన ప్రజలతో సంబంధాలు కోల్పోయరన్నారు. వెయ్యి రూపాయల నోటుకు గతంలో చాలా వాల్యూ ఉండేదని.. ఇప్పుడు అ నోటు ఉంటే తీసుకెళ్లి జైల్లో పెడతారని రేవంత్ గుర్తు చేశారు. అసెంబ్లీకి రా.. చర్చ పెడదామని రేవంత్ సవాల్ చేశారు. రైతు బంధు కూడా ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని.. ధనిక రాష్ట్రమంటూ అబద్ధాలు చెబుతూ.. అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారని మండిపడ్డారు.

ఫామ్ హౌస్ లో ఉండి సోది మాట్లాడటం కాదని ప్రజల్లోకి.. అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని సవాల్ చేశారు. పోల్ పెడితే కాంగ్రెస్ కన్నా బీఆర్ఎస్ కే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబర పడుతున్నారని.. సోషల్ మీడియా లైకులు చూసి సంబర పడుతున్న ఈ పెద్దాయన మానసిక పరిస్థితి చూస్తే జాలేస్తోందన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసినోడు.. కేంద్ర మంత్రిగా పని చేసినోడు.. టిక్ టాక్ లో ఎక్కువ లైకులు వచ్చాయని సంబర పడుతున్నారన్నాడు.

# ఇంకెప్పుడు చర్యలు తీసుకుంటారు?
## తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు అసహనం



హైదరాబాద్,31 జనవరి ( క్రాంతిన్యూస్ ):
తెలంగాణ లో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేసిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ జార్జి మైస్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. తెలంగాణ హైకోర్టు నాలుగు నెలల్లో ఎమ్మెల్యేల ఫిరాయింపుపై నిర్ణయం తీసుకోవాలని గత ఏడాది మార్చిలో చెప్పినా ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు. తగిన సమయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదన్నారు న్యాయవాది.

2లో

## భారత్‌ను
# మూడో ఆర్థిక శక్తిగా నిలుపుతాం
### - రాష్ట్రపతి ముర్ము



ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యమని అన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్‌కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశిస్తూ పార్లమెంట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు పార్లమెంట్ ఉభయ సభలు నివాళులు అర్పించాయి. ప్రధానిగా ఆయన చేసిన సేవలను పార్లమెంట్ సాక్షిగా కొనియాడారు. మరోవైపు మహా కుంభమేళా తొక్కిసలాట ఘటనలో మృతులకు సైతం ఉభయ సభల సభ్యులు నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. “బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం.

2లో

# నయా ఉస్మానియా దవాఖానకు శంకుస్థాపన చేసిన రేవంత్



హైదరాబాద్,31జనవరి (క్రాంతిన్యూస్):నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం సీఎం భూమి పూజ చేశారు. మొత్తం 26.3 ఎకరాల విస్తీర్ణంలో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం జరగనుంది. 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం.

## జీహెచ్‌ఎంసీ కార్యాలయం ముందు
# బీఆర్ఎస్ కార్పొరేటర్ల ఆందోళన



2లో

## దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ : ప్రధాని మోదీ



పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభానికి ముందు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నట్లు చెప్పారు. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారని.. పార్లమెంట్‌లో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు.

2లో

# ఉస్మానియా ఆస్పత్రికి మహర్దశ
## అంతర్జాతీయ సొబగులు.. అధునాతన హంగులు




హైదరాబాద్‌లో పెద్దాస్పత్రి అంటే మొదట గుర్తొచ్చేది ఉస్మానియా హాస్పిటల్. నిజాం కాలంలో దీనిని నిర్మించారు. వందేళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా హాస్పిటల్ బిల్డింగ్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. కొన్ని చోట్ల పెచ్చులూడిపడటం, డాక్టర్లు, స్టాఫ్ నిరసనలకు దిగడం సర్వ సాధారణమైంది.

2లో

## నేటిమాట

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే,
విద్యార్థిగానే ఉండు.
అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి
తీసుకెళుతుంది.



-సర్వేపల్లి రాధాకృష్ణన్

## సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై చర్యలు : ఏపీ కొత్త డీజీపీ



4లో

## కాంగ్రెస్ పాలనలో
# బిల్డర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు
### - హరీష్ రావు



హైదరాబాద్ ,31 జనవరి ( క్రాంతి న్యూస్ ):
కాంగ్రెస్ పాలనలో రైతులు, చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు.. ఇప్పుడు బిల్డర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. BRS పాలనలో నిర్మాణ రంగానికి స్వర్గధామంగా హైదరాబాద్ ఉందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఫ్లాట్లు అమ్ముడు పోలేదని బిల్డర్ ఉరేసుకునే పరిస్థితి రావడం శోచనీయమన్నారు. ఈ ఆత్మహత్యలన్నిటికీ ప్రత్యక్షంగా.. పరోక్షంగా కాంగ్రెస్ నిర్లక్ష్య పాలన, అనాలోచిత అసమర్థ విధానాలే కారణమని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రత దిగజారయని.. పాలన పట్ల ప్రజల్లో నమ్మకం లేదన్నారు. అనుమతి ఉన్న ఇళ్లను సైతం హైడ్రా కూల్చివేసిందని హరీష్ రావు ఫైర్ అయ్యారు. మూసీ, ఫార్మా సిటీ, మెట్రో కారిడార్ల విషయంలో ద్వంద్వ ప్రకటనలు చేసిందని.. రాష్ట్రంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ చేయలేదన్నారు. భవన నిర్మాణ అనుమతులకు బలవంతంగా వసూళ్లు చేస్తోందని ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు రావడం లేదన్నారు. ఇతర రాజకీయ, ఆర్థిక పరిణామాలు రియల్ ఎస్టేట్ రంగంపై గత 14 నెలలుగా తీవ్ర ప్రభావాన్ని చూపించాయని మాజీ మంత్రి అన్నారు.

2లో

# రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ రవిచంద్ర



వరంగల్, 31 జనవరి( క్రాంతిన్యూస్ ): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కే.ఆర్.సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి తదితరులు పార్లమెంటులో ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమైన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఉభయ సభల సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగం ముగిసిన తర్వాత ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసి కొద్దిసేపు ముచ్చటించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కై ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## న్యూడెమోక్రసీ పడమటి గూడెంలో కరపత్రాలు ఆవిష్కరణ



నర్సింహులపేట జనవరి 31(క్రాంతిన్యూస్): ప్రభుత్వములు అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న ప్రజల సమస్యలు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదు ఇచ్చిన హామీలు గ్యారంటీలు ఒక్కటి కూడా అమలు చేయలేదని ఈ హామీల పరిష్కారం కై ఫిబ్రవరి 20న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దంతాలపల్లి ఎస్ డి ఎల్ సి కార్యదర్శి చిర్ర యాకన్న పిలుపునిచ్చారు.

నరసింహుల పేట మండలం పడమటి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ముఖ్య కార్యకర్తలతో, కరపత్రాలు ఆవిష్కరణ జరిగింది. దంతాలపల్లి ఎస్ డి ఎల్ సి కార్యదర్శి. చిర్ర యాకన్న మాట్లాడుతూ ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చని పరిస్థితి ఈ ప్రభుత్వాలకు ఏర్పడిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు విస్మరిస్తున్నాయని ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరావాలని వారు అన్నారు. అర్హులైన వారందరికీ రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లులు, పెన్షన్లు ఇవ్వాలని లక్ష ఉద్యోగాలు భర్తీ చేయాలని వారన్నారు. ఉద్యోగాలలో స్థానికులకే అవకాశం ఇవ్వాలని,ఓపెన్ కాస్ట్ లను వ్యతిరేకించాలని,సాగు చేసుకుంటున్న భూములకు రియల్ ఎస్టేట్ దందా ఆపాలని,ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టాలని వారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కు కదలి రావాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో యాకక్క, లక్ష్మి, సుగుణమ్మ, సాయిలు, రమేషు, మల్లమ్మ, అమ్మిత, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దంతాలపల్లి ఎస్ డి ఎల్ సి కార్యదర్శి సిర్ర యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఖాజాపూర్ తాండ ప్రీమియర్ లీగ్ (సీజన్ 4) లో విజయం సాధించిన గోపాల్ నాయక్ టీం (ఐకాన్ స్టార్స్)



శంకరంపేట్ (ఆర్), 31 జనవరి (క్రాంతిన్యూస్ ): గత వారం రోజుల నుండి ఖాజాపూర్ తాండ గ్రామంలో ఖాజాపూర్ తాండ ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ నడుస్తుంది ఈరోజు ఫైనల్ మ్యాచ్ కావడంతో గోపాల్ నాయక్ టీం (ఐకాన్ స్టార్స్) విన్నర్ గా నిలిచారు. రన్నర్ గా విట్టల్ నాయక్ టీం (VJ స్టార్స్) నిలిచారు.శుక్రవారం తండాలో ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విజేత జట్టుకు రూ. 20 వేలు. ట్రోఫీ రన్నర్ జట్టుకు రూ. 10 వేల నగదు ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లాల్యా నాయక్, మాజీ సర్పంచ్ రామకృష్ణయ్య, కుంట నరేష్, తారాచంద్, మోతిలాల్, రమేష్, శివ, క్రికెట్ పోటీల నిర్వాహకులు ప్రశాంత్, సుభాష్, దాసు, నరేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ రాష్ట్ర రైతు రుణవిమోచన కమీషన్ ఛైర్మన్



సంగెం, 31 జనవరి (క్రాంతిన్యూస్ ): సంగెం మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కందగట్ల నరహరి తల్లి కందగట్ల లక్ష్మి నిన్న మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన మాజీ రాష్ట్ర రైతు రుణవిమోచన కమిషన్ ఛైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర రైతు సంఘం నాయకులు మోర్తాల చందర్ రావు, జండా రాజేష్, రాష్ట్ర అరె సంఘం నాయకులు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# “సాయి పేటలో వీరశైవ జంగమ కుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ”



ధర్మసాగర్, 31 జనవరి (క్రాంతిన్యూస్ ):ధర్మసాగర్ మండలం సాయి పేట గ్రామంలో వీరశైవ జంగమ కుల సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ బసవేశ్వర విగ్రహం దగ్గర అందరు కులస్తులు వచ్చి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి రవీందర్ కన్నెబోయిన శ్రీధర్ వీర శైవ జంగమ కులస్తులు కుల పెద్దమనిషి బక్కెర ప్రవీణ్ జోగాల నాగేంద్రం, బక్కెర శంకరయ్య, రవీందర్, సాంబశివుడు, సురేందర్, శ్రీశైలం, రాజేందర్ మహేందర్, సోమరాజు, శీలమంతుల త్రిలింగం, కనుకటి సారంగపాణి, సాయం రాజాకిషన్, జోగాల రాజేందర్, సుగురు శివరాజ్, బక్కెర సందీప్,రోహన్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# టీచర్స్ లయన్ క్లబ్ సేవలు అభినందనీయం మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు




నర్సింహులపేట,31 జనవరి (క్రాంతిన్యూస్ ): టీచర్స్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.5వేల విలువగల ప్లేట్లు, గ్లాసులు, పరీక్ష సామాగ్రి అందజేశారు. సామాగ్రిని అందించిన టీచర్స్ క్లబ్ చింతల సురేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అనంతరం టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ




పాఠశాలల బలోపేతం కొరకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దనాగారం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన, టీచర్స్ క్లబ్ కోశాధికారి ఎద్దు వెంకన్న, పూర్వ అధ్యక్షుడు కొండ నరసింహ రెడ్డి, రాయపల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు హుంగర్, ఛైర్మన్ తోట రమేష్, గోపాతండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, శ్యామల, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి

- కార్పొరేట్ ప్రైవేట్ హాస్పటల్ ఫీజుల దోపిడీని అరికట్టాలి.
- పి వై ఎల్ పి ఓ డబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం డిఎంహెచ్వో కార్యాలయం ముందు ధర్నా మరియు వినతిపత్రం.




ఖమ్మం,31 జనవరి (క్రాంతిన్యూస్ ): ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తలపెట్టింది. అందులో భాగంగా శుక్రవారం పి ఓ డబ్ల్యు–పి వై ఎల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వందలాది మందితో ఖమ్మం డిఎంహెచ్వో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి అనంతరం డిఎంహెచ్ఓ వినతిపత్రం అందజేయడం జరిగింది.

ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో ఆపరేషన్ల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని వారు మండిపడ్డారు. డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియా పై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని ,ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.

అలానే ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఖాళీగా ఉన్న డాక్టర్స్ నర్సులు ల్యాబ్ టెక్నీషియన్ ఇతర సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని అన్ని రకాల మందులు సదుపాయం అన్ని రకాల టెస్టులు స్కానింగ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలోనే సౌకర్యం కల్పించాలని. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి జిల్లా ప్రధాన ప్రభుత్వ హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి. వారు డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకినపల్లి లలిత ఆవుల మంగతాయి పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి భరత్ పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు టీ ఝాన్సీ జిల్లా సహాయ కార్యదర్శి శోభ పివైఎల్పిఓ డబ్ల్యు జిల్లా నాయకులు లక్ష్మణ్ అరుణ్ సరోజిని నరసమ్మ ప్రమీల చైతన్య స్వాతి అనిత అలివేలు రమేష్ వెంకటేష్ రామారావు కనకరాజు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మల్లికార్జున స్వామి

## భ్రమరాంబిక స్వామి అమ్మవార్లకు ఊయల సేవ..!



శ్రీశైలం ,31 జనవరి ( క్రాంతిన్యూస్ ): లోకకల్యాణం కోసం శ్రీశైలం దేవస్థానం శుక్రవారం సాయంత్రం స్వామి అమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించారు. ప్రతి శుక్రవారం, పౌర్ణమి, మూలా నక్షత్రం రోజుల్లో స్వామి అమ్మవార్లకు ఊయలసేవ జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పం పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించారు. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన స్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించారు. చివరగా ఊయలసేవ నిర్వహించారు. ఊయల సేవ సందర్భంగా స్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చన జరిపించారు. పుష్పాలంకరణకు పలు పుష్పాలు వినియోగించారు.

# డీఎస్సీ నోటిఫికేషన్‌పై ఏపీ సీఎం చంద్రబాబు, నారా లోకేశ్ కీలక ప్రకటన




అమరావతి ,31 జనవరి ( క్రాంతిన్యూస్ ): ఏపీ నిరుద్యోగులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డీఎస్సీపై ఏపీ సీఎం, మానవవనరుల శాఖ మంత్రి కీలక ప్రకటన చేశారు. ఎమ్మెల్యే ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోపే టీచర్ల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు.

ఏపీ సీఎం చంద్రబాబు కూడా డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్పందించారు. ఏపీలోని మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో కూటమి నేతలతో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. గాడితప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నామన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికలు ఏవైనా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియగానే 16,347 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నారా లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 80 శాతం టీచర్ల నియామకం చేపట్టింది టీడీపీనే అని తెలిపారు. టీచర్ల బదిలీ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకంగా డీఎస్సీని ప్రకటిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే గత ప్రభుత్వం 6100 పోస్టులతో ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించింది. కానీ ఇప్పటివరకు డీఎస్సీ ప్రకటన అందని ద్రాక్షలాగే మారింది.

# కేంద్రానికి మద్దతు ఉపసంహరించుకోవాలి..

## చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ.



అమరావతి : కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు ఏపీకి ప్రత్యేక హోదా గురించి ప్రశ్నించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. హోదా ఇవ్వకపోతే తక్షణమే కేంద్రానికి మద్దతును ఉపసంహరించుకోవాలన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్రాన్ని ప్రత్యేక హోదాపై నిలదీయాలని చంద్రబాబుకు రాసిన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న నరేంద్ర మోదీ రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి పార్టీ ఎంపీలు తమ గళాన్ని విప్పాలని సూచించారు. 10 ఏళ్లు హోదా ఇస్తామని ప్రధాని హామీని ప్రశ్నించాలన్నారు. కూటమి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోతే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరించారు. 2014లో బీజేపీ ప్రత్యేక హోదా ఇస్తుందని ఎన్డీయేలో భాగస్వామ్యమై కేంద్ర క్యాబినెట్‌లో పదవులు అనుభవించారని, ప్రస్తుత కేంద్ర మంత్రి వర్గంలోనూ ప్రాతినిధ్యం అనుభవిస్తున్న దృష్ట్యా హోదాపై స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అప్పుల్ల ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని చెప్పే మీరు హోదాతోనే సంపద సృష్టి జరుగుతుందని తెలుసుకోకపోవడం మీ అవివేకానికి నిదర్శనమని విమర్శించారు.

# రథసప్తమి రోజున తిరుమలలో పలు సేవలు రద్దు : టీటీడీ చైర్మన్



: తిరుమలలో రథసప్తమి సందర్భంగా ఫిబ్రవరి 4న సిఫారసు లేఖల దర్శనాలు, సర్వదర్శనం టోకెన్లు పూర్తిగా రద్దు చేసినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. శుక్రవారం టీటీడీ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

రథసప్తమి రోజున శ్రీవారి దర్శనానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. సిఫారసు లేఖల దర్శనాల రద్దుతో పాటు, తిరుపతిలో జారీ చేసే సర్వదర్శనం టోకెన్లు కూడా రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. నేరుగా వచ్చే భక్తులకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా అనుమతిస్తామని వెల్లడించారు. పలు ఆర్జిత సేవలను ఏకాంతంగా నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు.

మాఢ వీధుల్లో భక్తులకు ఎండ, చలి నుంచి రక్షణకు ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేస్తున్నామని బీఆర్ నాయుడు తెలిపారు. రథసప్తమికి భారీగా తరలి వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని 8 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచాలని నిర్ణయిచామని పేర్కొన్నారు.

**మహా కుంభమేళా లో సేవలందిస్తున్న టీటీడీ సిబ్బందికి ధన్యవాదాలు**

ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ రాజ్ వద్ద మహా కుంభమేళాలో టీటీడీ తరుపున శ్రీవారి నమూనా ఆలయంలో భక్తులకు విశేష సేవలు అందిస్తున్న టీటీడీ అర్చకులు, అధికారులు, సిబ్బందికి చైర్మన్ బీఆర్ నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహా కుంభమేళలో దాదాపు 250 మందికి పైగా ఉద్యోగులు సేవలు అందిస్తున్నారని తెలిపారు. రోజుకు సరాసరి పది వేలకు పైగా మంది శ్రీవారి నమూనా ఆలయంలో స్వామి వారిని దర్శించుకుంటున్నారన్నారు.

# టీటీడీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ. కోటి విరాళం

తిరుమల : తిరుమల వేంకటేశ్వరస్వామికి చెన్నైకి చెందిన ఓ భక్తుడు భారీ విరాళాన్నిఅందజేశారు. సెన్సార్ క్యాపిటల్ కంపెనీ ఎండీ, సీఈవో వెంకటేష్ కన్నపన్ టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ. కోటి డీడీని శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి శుక్రవారం అందజేశారు.

## తొక్కిసలాటలో గాయపడ్డ బాధితురాలికి పరిహారం పంపిణీ

జనవరి 8న తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయపడిన భక్తురాలికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పరిహారాన్ని అందించారు. కడప జిల్లా వీరపునాయనపల్లి మండలం, సర్వరాజుపేట కాలనీకి చెందిన బాధితురాలు జి. శైలజ గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందింది. ఈ సందర్భంగా రూ. 2 లక్షల డీడీని శుక్రవారం తిరుమలలోని చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో బాధితురాలికి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, శాంతారాంతో కలిసి అందజేశారు.



# సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై చర్యలు : ఏపీ కొత్త డీజీపీ



అమరావతి : సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ కొత్త డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అన్నారు. నూతన టెక్నాలజీ సహాయంతో రాష్ట్రంలో నేరాలను అరికడతామని వెల్లడించారు. శుక్రవారం విజయవాడలో ఏర్పాటు చేసిన డీజీపీ ద్వారకా తిరుమలరావుపదవీ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఏపీ పోలీసు శాఖలో ద్వారకా తిరుమలరావు చెరగని ముద్ర వేశారని, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు అనేక చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల నియంత్రణకు ఈగల్ టీమ్‌ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర కార్యక్రమాలను వివరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ టెక్నాలజీతో పోలీసుల సేవలను కొనసాగిస్తామని కొత్త డీజీపీ అన్నారు. నూతన డీజీపీగా నా శక్తిమేర పనిచేస్తానని పేర్కొన్నారు.పదవీ విరమణ చేస్తున్న ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశానని అన్నారు. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారామని వివరించారు. గడిచిన కొన్ని రోజులుగా సైబర్ క్రైమ్, గంజాయి, చిన్నారులపై నేరాల నియంత్రణకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహసోపేతంగా పని చేశారని వివరించారు. క్రమ శిక్షణ, నిజాయితీ, సంకల్పం కలిగి ఉంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు.

# పోలవరం ప్రాజెక్టు పూర్తికి కేంద్రం కృషి

## : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ప్రసంగంలో పోలవరం ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. ఇందుకు గాను కేంద్రం రూ. 12వేల కోట్లను కేటాయించిందని వెల్లడించారు.



గత మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడి పోటీ చేసి ఘన విజయం సాధించింది. అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించి కూటమి అధికారంలోకి వచ్చింది. ఏపీ నుంచి 21మంది కూటమి సభ్యులు ఎంపీలుగా గెలిచారు. దీంతో దేశంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటులో అతిపెద్ద భాగస్వామ్య పార్టీగా కూటమి ఆవిర్భవించింది.

అప్పటి నుంచి రాష్ట్రానికి కేంద్రం కొత్త పథకాల మంజూరు, నిధుల కేటాయింపునకు అధిక ప్రాదాన్యం ఇస్తూ వస్తుంది. ఇందులో భాగంగా ఏపీకి జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టు పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం అడిగిన వెంటనే రూ. 12 వేల కోట్లను మంజూరు చేసింది. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణకు మూడు విడతలుగా మరో రూ. 11,440 కోట్లను మంజూరు చేసింది. పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర రాజధాని నిర్మాణానికి కూడా హడ్కో ద్వారా సుమారు రూ. 18వేల కోట్లను రుణంగా ఆయా సంస్థల ద్వారా కేటాయించింది. జాతీయ రహదారుల నిర్మాణం, విశాఖ రైల్వే జోన్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులకు భారీ ఎత్తున నిధులను కేటాయించింది.

# తిరుమలలో కలకలం.. శ్రీవారి దర్శన నకిలీ టికెట్లు పట్టివేత



తిరుమల : కలియుగ ప్రత్యక్షదైవంగా కొలువబడుతున్న తిరుమల వేంకటేశ్వర సన్నిధిలో జరుగుతున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. శుక్రవారం నకిలీ టికెట్లతో వచ్చిన భక్తులను విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన నళినికాంత్ సహ మరో ఇద్దరు భక్తులు వైకుంఠం క్యూలైన్లో దర్శనానికి రాగా వారి టికెట్ స్కాన్ కాకపోవడంతో సిబ్బంది వెనక్కి పంపారు. వారు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణ ప్రారంభించారు. సతీష్ అనే దళారీ రూ. 10 లక్షల దాతల నకిలీ టికెట్లను ముగ్గురు భక్తులకు ఇచ్చి వారి వద్ద రూ. 2,100 వసూలు చేసి నకిలీ ఇచ్చినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. భక్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మూడు కంపార్టుమెంట్లలో వేచియుండగా టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 51,349 మంది భక్తులు దర్శించుకోగా 14,082 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా చెల్లించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 3.65 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# ఘనంగా ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావం. క్యాలండర్ ఆవిష్కరణ

## ఈ సంఘం తెలుగు రాష్ట్రాల్లో నూతన ఒరవడి సృష్టించబోతుంది- జూపూడి ప్రభాకర్



ఖమ్మం,31 జనవరి (క్రాంతిన్యూస్ ): ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ లో గల రామకృష్ణ ఫంక్షన్ హాల్ అంబేద్కర్ సభా ప్రాంగణంలో ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి పణితి రమేష్ బాబు అధ్యక్షత వహించగా మాల విద్యార్థి సంఘ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనమండలి సభ్యులు జాతీయ మాల మహానాడు అధ్యక్షులు జూపూడి ప్రభాకర్ రావు, జాతీయ మాల మహానాడు అధ్యక్షులు గండమల్ల చెన్నయ్య, సమతా సైనిక్ దళ్ భారతదేశ ఉపాధ్యక్షులు దిగంబర్ కాంబ్లీ ముఖ్యులుగా హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనమండలి సభ్యుడు జూపూడి ప్రభాకర్ రావు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలకు విద్యార్థి సంఘాలు ఉన్నప్పటికీ జాతిని మేల్కొల్పే భాగంలో మాల విద్యార్థులు హాస్టల్లో, గురుకులాల్లో చదువుకున్న వారు ఎవరైతే ఉన్నారో వారు గొప్ప ఆలోచన తోటి వారి యొక్క ఆలోచనలో నుంచి పుట్టినటువంటి ఈ ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఒక తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తెలుగు రాష్ట్రాలలో వారి యొక్క సేవలు ఉపయోగపడాలని అభిలాసించారు. సమయం నగదు మేధో సంపతి ఈ మూడింటిలో ఏదో ఒకటి తన జాతి కోసం కేటాయించినట్లయితే ఈ సమాజంలో ఆ జాతి మనుగడ ఎంతో బాగుంటుందని అభివర్ణించడం జరిగింది . అదేవిధంగా ప్రతి మనిషి తన జీవితంలో చదువు అనే ఆయుధాన్ని ముందు పెట్టుకున్నట్లైతే విజ్ఞాన ఘనిని ఆస్వాదించినట్లయితే తను అనుకున్న లక్ష్యాలు తను అనుకున్న మైలురాళ్ల దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. సమతా సైనిక్ దళ్ దేశ ఉపాధ్యక్షులు దిగంబర కాంబ్లీ మాట్లాడుతూ మాల జాతి ఔన్నత్యాన్ని మాల జాతి పౌరుషాన్ని మాల జాతి చరిత్రను చాలా చక్కగా వివరిస్తూ ఈ యొక్క తన జాతిని తన జాతి యొక్క పూర్వపరాలను విద్యార్థి దశనుంచే తెలుసుకొని జాతిలో గొప్ప వ్యక్తులుగా పేరు పొందాలని తద్వారా సమాజానికి ఉపయోగకరంగా ఉండాలని పేర్కొన్నారు.

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య మాట్లాడుతూ మనువాదులతో ఫొత్త పెట్టుకున్న మందకృష్ణ మాలల మీద విషం చిమ్మటం మానుకొని, 341 అధికరణ ద్వారా రాజ్యాంగ సవరణ చేసుకొని మీకు చేతనైతే నీ మోడీతో పార్లమెంట్లో చట్ట సవరణ చేపించుకో కానీ మాలల మీద విషయం చిమ్మితే ఖబర్దార్ అంటూ తీవ్రంగా ధ్వజమెత్తారు. చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయి కానీ మళ్లీ నీ జాతిని డప్పు కొట్టే కాడికి తీసుకెళ్లి ఉద్యోగాలు రాలేదని ముసలి కన్నీరు కారుస్తూ జాతిని అడ్డం పెట్టుకొని నీవు ప్రజాక్షేత్రంలో ఎంతో కాలం మనగడం సాధించలేవని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ మాల మహానాడు ఉమ్మడి జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం,ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోకన్వీనర్ పల్లా రాజశేఖర్, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గుండేటి రమేష్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల జిల్లా నాయకులు జంగం లక్ష్మణరావు, ప్రసాద్, డా బి ఆర్ అంబేద్కర్ సంగం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య గౌరవ అధ్యక్షులు మద్రి ప్రకాష్, గార్లపాటి రవి, జి కృష్ణ, అధ్యక్షుడు దాసరి వీరబాబు, ఉపాధ్యక్షులు పనికి పాపారావు గండమల్ల ప్రభాకర్ రావు జాయింట్ సెక్రెటరీ పాలకుర్తి భాస్కర్, పనితీ రమేష్ బాబు నందికోల బాలకృష్ణ, బుర్రి నరసింహారావు ముత్తమాల ప్రకాష్ గోరంట్ల వెంకటేశ్వర్లు పూరేటి వెంకటేశ్వర్లు హరీష్ దామాల రామారావు గుజ్జు కృష్ణ వరికుటి మోహన్, కందుల చంద్రయ్య ఆటాపాట పాగి వెంకన్న, కొరివి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరకుడువెంకటయ్య.!!




పర్వతగిరి,31 జనవరి (క్రాంతిన్యూస్ ): పర్వతగిరి మండలంలోని గోపనపల్లి గ్రామానికి చెందిన జన్ను దూడయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబ సభ్యులను వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ .టి.ఎం ఆర్ పి ఎస్. రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం కాంగ్రెస్ లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్

పర్వతగిరి, 31 జనవరి (క్రాంతిన్యూస్) : శుక్రవారం పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీ నెరవేర్చటమే కాంగ్రెస్ పార్టీ నైజాం అని శ్రీనివాస్ నాయక్ అన్నారు. కొంతమంది టిఆర్ఎస్ నాయకులు 420 హామీలు ఇచ్చారని వారికి పని పాట లేక కొన్ని విమర్శలు చేస్తా ఉన్నారు నేను వారికి సూటిగా డిమాండ్ చేస్తున్న గత పది సంవత్సరాలు మీరు ఒక్క రేషన్ కార్డు ఇచ్చారా, మీ పార్టీ నీరు పేదలకు మండలంలో ఎన్ని ఇల్లు కట్టించారు, ఎన్ని గ్రామాలకు డబల్ బెడ్ రూమ్ లు ఇచ్చారు బీసీ మైనార్టీ వర్గాలకు ఏమైనా సంక్షేమ పథకాల అందించారా అని శ్రీనివాస్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం మా నాయకుడు కె.ఆర్ నాగరాజు గారు ఈ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలు ఇచ్చి తీరుతామని గతంలో పాలించిన నాయకులు వారికి ఏం పని పాట లేక కొన్ని విమర్శలు చేస్తున్నారని వారికి ప్రజలే తగిన సమాధానం చెప్తారని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజా ప్రభుత్వంలో అన్ని సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలు అభివృద్ధి చేయడమే మా ప్రజా ప్రజా ప్రభుత్వ లక్ష్యమని శ్రీనివాస్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అక్బర్ పాషా , తెలంగాణ ఉద్యమ పోరం కన్వీనర్ చల్ల వెంకన్న, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నరుకుడు రవీందర్, బీసీ సెల్ నాయకులు చిరుకొండ వెంకన్న, పంతు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# దేవరపెట్టే మహాయాత్ర ని విజయవంతం చేయండి: మెట్టు వెంకటనారాయణ



తొర్రుర్, 31 జనవరి (క్రాంతిన్యూస్ ): ఫిబ్రవరి 1 తారీఖు న చీకటాయపాలెం నుంచి ఉదయము 6:30 కు బయలుదేరి తొర్రూరు దంతాలపల్లి మద్దిరాల నూతనకల్ నిమ్మికళ్ళు కుడకుడ రోడ్డు మీదుగా సూర్యాపేట మరియు కేసారం వరకు జరుగుతుంది. మరుసటి రోజు ఆదివారం 2 తారీకు రాత్రి కేసారం నుండి లింగమంతుల స్వామి జాతర గుట్టపైకి మహాయాత్ర జరుగును ఈ మహాయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ యాత్రకు ముఖ్య అతిధిగా పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి , నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు వివిధ యాదవులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు, పూజారులైన తండ రామస్వామి తండా.లింగమూర్తి, తండా. యాకన్న, తండా. రవి, తండా.అశోక్, తండా.వెంకన్న, తండా.నరేష్, తండా.అంజయ్య, తండా.రామసిద్ధయ్య, తండా.హరీష్, తండా.సురేష్ లు ఈ మహా యాత్ర లో పూజారులు గా మహా యాత్రని కొనసాగిస్తారని రాష్ట్ర అధ్యక్షులు మెట్టు వెంకటనారాయణ యాదవ్ తెలిపారు.

# బిసి రాజకీయ యుద్ధ భేరి విజయవంతం చేయండి

## తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్



రాయపర్తి,31 జనవరి ( క్రాంతిన్యూస్ ) : రాయపర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పట్టపురం ఏకాంతం గౌడ్ మాట్లాడుతూ ఫిబ్రవరి రెండో తారీఖున జరగబోయే బీసీ రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభకు ఈరోజు పోస్టర్ ఆవిష్కరణ రంగసాయిపేట సొసైటీ, ఇల్లంద సొసైటీ, రాయపర్తి సొసైటీ ఆధ్వర్యంలో జరిగిందని ఈ కార్యక్రమంలో పట్టాపురం ఏకాంతంగా గౌడ్ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, తీగల లక్ష్మణ్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ జిల్లా అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,, హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్, గడ్డమీది రమేషు గౌడ్, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, రంగసాయిపేట సొసైటీ పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, కత్తి ఎల్లా గౌడు, పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, విలాసాగరం శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి సుమన్ గౌడ్, పాలకుర్తి చంద్రమోహన్ గౌడ్ పాలకుర్తి రమేష్ గౌడ్ విలాసాగరం భాస్కర్ గౌడ్ ఇల్లంద సొసైటీ సమ్మెట సురేందర్ గౌడ్, సట్ల సూరి గౌడ్, సట్ల వెంకట రామ నరసయ్య గౌడ్ సట్ల సాయిల్ గౌడ్, సట్ల లక్ష్మీనారాయణ గౌడ్ మాజీ జెడ్పిటిసి, రాయపర్తి అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్, సంఘం నాయకులు నలమాస సారయ్య గౌడ్, బైరి యాకయ్య గౌడు, పట్టాపురం బిక్షపతి గౌడ్, బొమ్మెర ఎల్లగౌడ్, పర్వతగిరి మండల నాయకులు రంగు జనార్ధన్ గౌడ్, రంగు కుమారు స్వామి గౌడ్ రంగు వెంకన్న గౌడ్ బూర శ్యామ్ గౌడ్ దొమ్మటి లక్ష్మీనారాయణ గౌడ్ రంగు కుమారస్వామి గౌడ్ దేవా, జనగాం శ్రీనివాస్ గౌడ్ తీగల వీరస్వామి గౌడ్, నెక్కొండ మండల నాయకులు కారింగుల సురేష్ గౌడ్, తాళ్ల పెళ్లి చెన్నకేశవ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ధనుక కంపెనీ ఆధ్వర్యంలో మామిడి రైతులకు శాస్త్రవేత్తలచే అవగాహన సదస్సు



పర్వతగిరి, 31 జనవరి (క్రాంతిన్యూస్ ): పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో ధనుక కంపెనీ ఆధ్వర్యంలో మామిడి రైతులకు రైతు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలోశాస్త్రవేత్తలు బి దిలీప్ కుమార్, పర్వతగిరి అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్, డాక్టర్ విశ్వతేజ్, ఎస్ఎంఈ, శంకర్ ఏరియా మేనేజర్ శ్రీనివాస్, వరంగల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ జితేందర్ రెడ్డి, అగ్రికల్చర్ ఎఈఓ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఎంఈ శంకర్ మాట్లాడుతూ.. వడ్లకొండ గ్రామంలో సమావేశంలో పాలుగోన్నా శాస్త్రవేత్తలు మామిడి తోటలు తిరిగి పరిశీలన చేసి రైతులకు వివరించడం సంతోషం అన్నారు. రైతులు మట్టి పరీక్ష చేసుకోవాలన్నారు ఈ రోజుల్లో రైతులు పంట పొలాల్లో పశువుల ఎరువు వాడడం లేదు భూసారం కోసంకనీసం పచ్చి రొట్టె ఎరువులు పెంచాలి పెంచి 35 రోజుల్లో భూమిని కలియదున్నినట్లయితే భూసారం పెరుగుతుంది అని తెలిపారు. మామిడిలో వచ్చు తేనేమంచు పురుగులు గుంపులుగా చేరి ఆకుల నుండి రసాన్ని పిలుస్తాయి దీని వలన పూత పిందేవాడిరాలిపోతాయి కావున దీనికి ధనుక డిసైడ్ 500గ్రాములు 500 లీటర్ల నీటికి మరియు అరేవా250గ్రాములు కలిపి వాడాలి అని సూచించారు అలాగే మామిడి లో వచ్చు తెగుళ్ల కు జానెట్ 400 ఎం.ఎల్ వాడాలని సూచించారు శాస్త్రవేత్తలు మామిడిలో Won't యాజమాన్య పద్ధతు ల గురించి వివరించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో వడ్లకొండలో అధిక రైతులు మామిడి తోటలు వేశారని రైతుల కోసం మామిడి తోటలకు తీసుకోవాల్సిన పద్ధతులు తెలియజేయుటకు శాస్త్రవేత్తలతో ధనుక కంపెనీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. మామిడి తోట రైతులు శాస్త్రవేత్తలు తెలిపిన పద్ధతులు పాటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 100 మంది మామిడి తోట రైతులు పాలుగోన్నారు.

# మల్లికార్జున ఖర్గే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి



పర్వతగిరి , 31 జనవరి (క్రాంతిన్యూస్ ): జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ

జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గంగలో స్నానాలు చేస్తే పాపాలు, దరిద్రం పోతదా అని వక్రీకరిస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ మాట్లాడిన మాటలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మహా కుంభమేళాకు 5500 కోట్లు ఖర్చు చేస్తే కుంభమేళా జరిగే కేవలం 45 రోజులలో 25 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు ఆదాయం వచ్చినట్లు అధికార వర్గాలు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా 6 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ కుంభమేళా ద్వారా ఉపాధి దొరికిందన్నారు. కుంభమేళా జరిగే ప్రయాగ రాజ్ ప్రాంతంలో ముందస్తుగా చేపట్టిన పనులకుగాను 45 వేల కుటుంబాలకు ఉపాధి దొరికిందని,ఈ విధంగా కొన్ని వేల కుటుంబాలకు ఉపాధి దొరకడం వల్ల పేదరికం కూడా తగ్గుతుందన్న కనీస జ్ఞానం ఒక జాతీయ పార్టీ అధ్యక్షునికి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులుగా కొనసాగే అర్హత కూడా మల్లికార్జున ఖర్గే కు లేదని దుయ్యబట్టారు.

ఆరోగ్య క్రాంతి
KR TV క్రాంతి
శనివారం 01 ఫిబ్రవరి 2025
epaper.krtvnews.com

# ఎముకలు బలంగా ఉండాలంటే.. ఈ ఫుడ్ తినాల్సిందే..!



హెల్త్ న్యూస్,31 జనవరి (క్రాంతిన్యూస్): శరీరానికి స్థిరమైన ఆకారాన్ని కల్పించేవి ఎముకలే. ఎముకలే లేకపోతే శరీరం ముద్దలా మారి, కుప్పకూలుతుంది. మనం తేలికగా కదలటానికి, చురుకుగా ఉండటానికి ఎముకలు బలంగా ఉండటం ఎంతైనా అవసరం. లేదంటే అవి తేలికగా అరగటం, చిన్న దెబ్బలకే విరగుతాయి.. వయసు పెరిగే కొద్దీ విపరీతంగా బాధిస్తాయి. శరీరంలోని అన్ని భాగాల్లాగే ఎముకల ఆరోగ్యంపై కూడా శ్రద్ధ పెట్టాలి. ఈ విషయంలో చాలా మంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం వల్ల.. తర్వాత పరిణామాలు చవిచూడాల్సి వస్తోంది. ఎముకలు బలహీనపడినా, ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినా..మొత్తం శరీరాన్ని స్తంభింపజేస్తుంది.

ఈ రోజుల్లో, చెడు ఆహారపు అలవాట్లు, నిశ్చల జీవనశైలి, ఒత్తిడి, నిద్రలేమి, వ్యాయామం చేయకపోవడం.. వంటి కారణాల వల్ల ఎముకల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. కొంతమందికి చిన్నవయసులోనే కీళ్ల నొప్పులు, నడుము నొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి ప్రధాన కారణం శరీరంలో కాల్షియం లేకపోవడం. ఆహారంలో తగినంత క్యాల్షియం లేకపోయినా, శరీరం క్యాల్షియంను గ్రహించలేకపోయినా ఎముకలు బలహీనమవుతాయి. మన శరీరం క్యాల్షియంను తయారుచేసుకోలేదు. దీన్ని ఆహారం ద్వారానే తీసుకోవాల్సి ఉంటుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉండాలంటే.. కాల్షియం అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. ప్రముఖ పోషకాహార నిపుణురాలు నమామి అగర్వాల్ కాల్షియం మెండుగా ఉండే ఆహార పదార్థాలు సూచించారు. ఇవి మన వంట గదిలో సులభంగా లభిస్తాయని అన్నారు.

**బీన్స్**

ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే బీన్స్ తీసుకుంటే మంచిది. ఇందులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. బీన్స్ బోన్ మాస్ పెంచి.. ఎముకలు బలంగా మారడానికి సహాయపడుతుంది. ఎముకల నష్టాన్నీ నియంత్రిస్తుంది. కానీ ఇది ఎముక నష్టాన్ని కూడా నివారిస్తుంది. మీ డైట్‌లో బీన్స్ తీసుకుంటే.. ఆందోళన, నిద్రలేమి సమస్య తగ్గుతుంది. రోజుకు 1/2 కప్పు బీన్స్ తీసుకుంటే.. తగినంత కాల్షియం పొందవచ్చు

**నువ్వులు**


నువ్వుల్లో రాగి, మెగ్నీషియం, కాల్షియం, ఆరోగ్యకరమైన ఒమేగా-3 కొవ్వులు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ప్రోటీన్ కూడా అధికంగా ఉంది. ఈ పోషకాలన్నీ ఎముకల సమస్యలతో బాధపడేవారికి మేలు చేస్తాయి. పావు కప్పు (36 గ్రాములు) నువ్వుల్లో దాదాపు 200 కేలరీలు, 351 మిల్లీగ్రాముల కాల్షియం ఉంటుంది. నువ్వులు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. డయాబెటిక్ పేషెంట్స్ వారి డైట్‌లో నువ్వులను చేర్చుకోవచ్చు.. వేసవిలో, ఒక చెంచా తెల్ల నువ్వులను కొన్ని నీళ్లలో రాత్రంతా నానబెట్టి, ఉదయం తింటే మంచిది.

**రాగులు..**

రాగులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా చేయడానికి సహాయపడుతుంది. రాగులు పిల్లలకు, వృద్ధులకు మంచి ఆహారం. రాగులు మీ ఆహారంలో తీసుకుంటే.. ఎముకుల గల్లబారడం, ఎముకలు పగుళ్ల వంటి సమస్యలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. డైలీ రాగి జావను తాగవచ్చు. ఉదయం టిఫిన్‌గా.. మొలకెత్తిన రాగులను తినవచ్చు. దీంతోపాటు రాగి పిండితో ఇడ్లీలు, దోశలను తయారు చేసుకొని తినవచ్చు.

# మైగ్రేన్‌ను వదిలించుకోవడానికి సింపుల్ చిట్కాలు

హెల్త్ న్యూస్,31 జనవరి (క్రాంతిన్యూస్): మైగ్రేన్ తలనొప్పి వల్ల వికారం, వాంతులు వల్ల కానీ, లేదంటే కాంతి, ధ్వనికి సున్నితత్వం వంటి వాటివల్ల సంభవించవచ్చు. చాలా మందిలో, తలకి ఒక వైపు మాత్రమే నొప్పి బాధపెడుతుంది.మైగ్రేన్ సమస్యను వదిలించుకోవడానికి ద్రాక్ష రసం లేదా కొబ్బరి నీరు త్రాగాలి.నిమ్మరసంలో అల్లం మిక్స్ చేసి తాగినా సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. దాల్చిన చెక్కను పేస్టులా చేసి నుదుటిపై రాసి, అర్థగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేస్తే ఫలితం వుంటుంది. ఈ సమస్య వున్నవారు బలమైన కాంతికి తగలకుండా చూసుకోవాలి.మైగ్రేన్ వచ్చినప్పుడు మాడు పైన మసాజ్ చేస్తుంటే సమస్య తగ్గుతుంది.పాలలో బెల్లం కలిపి త్రాగినా ఫలితం వుంటుంది.రెగ్యులర్ యోగా చేసినా కూడా సమస్య నుంచి బయటపడవచ్చు.శరీరాన్ని హైడ్రేటెడ్‌గా వుంచుకోవాలి.



# వీటిని తింటే బరువు తగ్గించడంతో పాటు గుండెను పదిలంగా ఉంచుతుందంట

హెల్త్ న్యూస్,31 జనవరి (క్రాంతిన్యూస్ ): ప్రస్తుత జనరేషన్‌లో చాలా మంది లైఫ్ స్టైల్ మీద ఎక్కువగా ఫోకస్ పెట్టడం లేదు. ఉరుకుల పరుగుల జీవితంలో ఓ పక్కా ప్రణాళిక లేకుండా బతికేస్తున్నారు. సరైన టైంలో తినకపోవడం, జంక్ ఫుడ్ తినడం, స్మోకింగ్, డ్రింకింగ్ ఇలా ఓ పద్ధతి లేకుండా జీవిస్తున్నారు. దీంతో.. చాలా ఆరోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. అందులో గుండె పోటు, అధిక బరువు, క్యాన్సర్ వంటి సమస్యలు కూడా ఉన్నాయి. అయితే, ఈ సమస్యలు రాకుండా ఉండాలంటే తినే ఆహారంపై తగిన శ్రద్ధ తీసుకోవాలి. ఫైబర్ రిచ్ ఆహారాల్ని డైట్‌లో భాగం చేసుకుంటే చాలా వ్యాధుల్ని కంట్రోల్ చేయవచ్చంటున్నారు నిపుణులు. జీర్ణక్రియ సక్రమంగా పనిచేయడానికి, బరువును అదుపులో ఉంచడానికి ఫైబర్ సాయపడుతుంది. రోజూవారి ఆహారంలో ఫైబర్ తీసుకోవడం వల్ల వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. ఫైబర్ డైట్ గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇంతకీ ఫైబర్ రిచ్ డైట్‌లో ఉండే ఆహారాలేంటి? వాటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.




**ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలు**

బాదం, చియా, అవిసె వంటి గింజలు

- ఓట్స్, బీన్స్
- తృణధాన్యాలు (బార్లీ, బ్రౌన్ రైస్, బ్రౌన్ బ్రెడ్, కొర్రలు, జొన్నలు)
- అవకాడో
- బ్రకోలి, క్యారెట్, బ్రస్సెల్స్ మొలకలు వంటి కూరగాయలు
- బఠానీలు, పాలకూర, చిరుధాన్యాలు
- తాజా పండ్లు, పప్పు ధాన్యాలు

**ఫైబర్ రిచ్ డైట్‌తో ప్రయోజనాలు**

**బరువు తగ్గుతారు**

ఈ రోజుల్లో చాలా మంది అధిక బరువు, ఊబకాయం సమస్యలతో బాధపడుతున్నారు. ఇలాంటి వారికి ఫైబర్ రిచ్ డైట్ బెస్ట్ ఆప్షన్. ఫైబర్ లేదా పీచు పదార్థం గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గట్ బ్యాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫైబర్ రిచ్ డైట్ తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన ఉంటుంది. దీంతో ఆకలి అదుపులో ఉంటుంది. దీంతో.. అతిగా తినాలనే కోరిక తగ్గుతుంది. అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉండవచ్చు. ఫైబర్ శరీరంలోని కొవ్వు త్వరగా కరగడానికి సహాయపడుతుంది, బెల్లీ ఫ్యాట్ తగ్గుతుంది. దీంతో బరువు తగ్గవచ్చంటున్నారు నిపుణులు. రక్తంలో షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి

ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారాల్ని తీసుకోవడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. మానవ శరీరం ఫైబర్‌ను గ్రహించుకోలేదు, అలా అనీ విచ్ఛిన్నం చేయలేదు. రక్తంలో పెరిగే చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చూస్తూ రక్తంలోకి గ్లూకోజు నెమ్మదిగా వెళ్లేలా చేస్తుంది. వైద్యులు సాధారణంగా 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు ప్రతిరోజూ 22-35 గ్రాముల ఫైబర్ తీసుకోవాలని సిఫార్సు చేస్తారు.

**గుండెకు మేలు**


ఫైబర్ రిచ్ డైట్ గుండెకు మేలు చేస్తుంది. నీటిలో కరగని ఫైబర్ ఆహారాలు గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. సాధారణంగా చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండెకు ముప్పు కలుగుతుంది. అదే ఫైబర్ రిచ్ డైట్ వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. కరగని ఫైబర్ ఎక్కువగా విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాల్లో లభిస్తుంది. వీటిని డైట్‌లో భాగం చేసుకోండి. రెగ్యులర్‌గా తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో ఇన్ఫ్లమేషన్ లెవల్స్ తగ్గుతాయి. మంట, వాపు రాకుండా చూసుకుంటుంది.

**క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది**

చిక్కుళ్లు, బ్రకోలి, బ్రస్సెల్స్ మొలకలు, తృణధాన్యాల్లో లభించే ఫైబర్ వల్ల కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వీటిలో లభించే ఫైబర్ నీటిలో కరుగుతుంది. నీటిలో కరిగే ఫైబర్ లేదా పీచు పదార్థం చాలా మృదువుగా ఉంటుంది. దీంతో మల విసర్జన సాఫీగా జరుగుతుంది. దీంతో కొలొరెక్టర్ క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.

**రోజుకు ఎంత ఫైబర్ తీసుకోవాలి?**

ఫైబర్ ఎంత తీసుకోవాలన్నది జీర్ణ వ్యవస్థ పరిమాణం బట్టి ఉంటుంది. పెద్దగా ఉంటే ఎక్కువ ఫైబర్ అవసరం ఉంటుంది. ఉదాహరణకు 50 కిలోల బరువు ఉన్నవారికి 20 నుంచి 25 గ్రాముల ఫైబర్ అవసరం. అదే 75 కిలోల బరువుంటే సుమారు 30 నుంచి 35 గ్రాముల ఫైబర్ కావాలి. బ్రేక్ ఫాస్ట్‌లో ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు.



క్రాంతి
క్రీడలు
epaper.krtvnews.com

# టీం ఇండియాదే నాలుగో టీ-20

## ఇంగ్లాండ్ పై 15 పరుగుల తేడాతో విజయం



స్పోర్ట్స్ న్యూస్,31 జనవరి (క్రాంతిన్యూస్ ): పుణెలో ఇంగ్లండ్, టీం ఇండియా మధ్య శుక్రవారం జరిగిన నాలుగో టీ-20 మ్యాచ్‌లో టీం ఇండియా 15 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-1 తేడాతో కైవసం చేసుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 182 పరుగులు చేయాల్సిన ఇంగ్లండ్ 19.4 ఓవర్లలో 166 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో హారిబ్రూక్ 26 బంతుల్లో 51 పరుగులు చేసి వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో అర్షదీప్ సింగ్ కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారి పట్టాడు. ఓపెనర్లలో బెన్ డెకెట్ 39 పరుగులు, ఫిల్ సాల్ట్ 23 పరుగులు మినహా మిగతా బ్యాటర్లు ఎవరూ నిలవలేక పోయారు. భారత్ బౌలర్లలో రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా చెరో మూడు, వరుణ్ చక్రవర్తి రెండు, అర్షదీప్ సింగ్, అక్షర్ పటేల్ చెరో వికెట్ తీశారు.అంతకు ముందు తొలుత బ్యాటింగ్ చేసిన టీం ఇండియా నిర్దేశిత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్‌లు కోల్పోయి 181 పరుగులు చేసింది. శివం దూబే, హార్దిక్ పాండ్యా చెరో 53 పరుగులు చేశారు. రింకూ సింగ్ 30, అభిషేక్ శర్మ 29 పరుగులతో పర్వాలేదనిపించారు. ఇంగ్లండ్ బౌలర్లలో సాఖిబ్ మహ్మద్ మూడు, జామీ ఓవర్‌టన్ రెండు, బ్రైడన్ కార్సె, అదిల్ రషీద్ చెరో వికెట్ తీశారు.

# ఫైనల్‌లో యువ భారత్.. ఫిబ్రవరి 2న దక్షిణాఫ్రికాతో టీమిండియా ఫైట్..!



స్పోర్ట్స్ న్యూస్,31 జనవరి (క్రాంతి న్యూస్ ): కౌలాలంపూర్ వేదికగా జరిగిన అండర్-19 వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో యువ భారత్ ఫైనల్‌లోకి ప్రవేశించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో సెమీ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను తొమ్మిది వికెట్ల తేడాతో టీమిండియా ఓడించింది. 114 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా.. మరో ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే.. ఘన విజయం సాధించింది. ఫిబ్రవరి 2న ఆదివారం దక్షిణాఫ్రికాతో టీమిండియా తలపడనున్నది.

మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ఇంగ్లిష్ జట్టును తక్కువ స్కోర్‌కే పరిమితం చేశారు. ఆ తర్వాత బరిలోకి దిగిన టీమిండియా వికెట్ నష్టపోయి 15 ఓవర్లలోనే 117 పరుగులు చేసి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. లక్ష్య చేధనలో కమలిని-త్రిష జోడీ టీమిండియాకు మంచి శుభారంభం అందించింది. ఇద్దరు తొలి వికెట్‌కు 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలల్పారు. ఫోబ్ బ్రెట్ బౌలింగ్ త్రిష అవుట్ అయ్యింది. 29 బంతుల్లో 35 పరుగులు చేసింది. త్రిష తొలి సూపర్ సిక్స్ మ్యాచ్‌లో సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌వుమెన్‌గా నిలిచింది. ఆ తర్వాత కమలిని, సానిక చల్కే జోడీ టీమిండియా విజయాన్ని ఖరారు చేశారు. భారత్ ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది. కమలిని 50 బంతుల్లో 56 పరుగులతో రాణించింది. సానికా 12 బంతుల్లో ఒక ఫోర్ సహాయంతో 11 పరుగులు చేసి అజేయంగా నిలిచింది.

ఇంగ్లాండ్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. దేవినా పెర్రిన్, కెప్టెన్ అబి నార్గ్రోవ్ తప్ప ఇతర బ్యాటర్స్ రాణించలేకపోయారు. పెర్రిన్ 40 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 45 పరుగులు చేయగా, నార్గ్రోవ్ 25 బంతుల్లో మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 30 పరుగులు చేసింది. పారుణిక సిసోడియా, వైష్ణవి శర్మ బంతితో ఆకట్టుకున్నారు. ఇద్దరు చెరో మూడు వికెట్ల పడగొట్టారు. ఆయుషి శుక్లాకు రెండు వికెట్లు దక్కాయి.

# సచిన్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించిన బీసీసీఐ..



స్పోర్ట్స్ న్యూస్,31 జనవరి (క్రాంతిన్యూస్): టీమిండియా దిగ్గజ క్రికెటర్, మాజీ కెప్టెన్ సచిన్ టెండూల్కర్‌కు బీసీసీఐ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రకటించింది. శనివారం బీసీసీఐ వార్షిక కార్యక్రమంలో సచిన్‌ను అవార్డుతో సత్కరించనున్నది. సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు సచిన్‌ను ఎంపిక చేసినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. భారత క్రికెట్‌కు దిగ్గజ ఆటగాడు అందించిన సేవలు అమోఘమని పేర్కొన్నాయి. ఈ పురస్కారాన్ని స్వీకరించనున్న 31వ ఆటగాడు సచిన్ టెండూల్కర్ కావడం విశేషం. గతంలో మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి, లెజెండరీ వికెట్ కీపర్ ఫరూక్ ఇంజినీర్ సహా పలువురు ఈ అవార్డును అందుకున్నారు. 1994లో భారత జట్టు తొలి కెప్టెన్ కర్నల్ సీకే నాయుడు గౌరవార్థం ఈ అవార్డును బీసీసీఐ తీసుకువచ్చింది. సీకే నాయుడు 1916 నుంచి 1963 వరకు సుదీర్ఘంగా 47 సంవత్సరాల పాటు ఫస్ట్‌క్లాస్‌లో కొనసాగారు. ఇది ప్రపంచ రికార్డు కావడం విశేషం.

సచిన్ గణాంకాలు..

ఇంటర్నేషనల్ క్రికెట్ అత్యధిక పరుగులు చేసిన ఏకైక ఆటగాడు సచిన్. సెంచరీల్లోనూ సెంచరీ కొట్టిన ఏకైక ఆటగాడు. టెస్ట్ క్రికెట్‌తో పాటు, వన్డే ఫార్మాట్‌లోనూ సచిన్ అనేక రికార్డులు నెలకొల్పాడు. అతను వన్డేల్లో 44.83 సగటుతో 18,426 పరుగులు చేయగా.. ఇందులో 49 సెంచరీలు, 96 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక టెస్ట్‌ల్లో 53.78 సగటుతో 15,921 పరుగులు చేశాడు. ఇందులో 51 సెంచరీలు, 68 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తన కెరియర్‌లో కేవలం ఒకే ఒక టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు ఆటగాడు సచిన్ టెండూల్కర్. భారత్ తరపున మొత్తం 664 మ్యాచ్‌లు ఆడాడు. 48.52 సగటుతో 34,357 పరుగులు చేశాడు. వీటిలో 100 సెంచరీలు, 164 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

క్రికెట్ ఐకాన్‌గా..

సచిన్ కేవలం అద్భుతంగా పరుగులు సాధించడమే కాకుండా క్రికెట్‌కు ఐకాన్‌గా మారాడు. 1989లో 16 సంవత్సరాల వయసులో పాకిస్తాన్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. రెండు దశాబ్దాల పాటు భారత జట్టుకు విశేష సేవలు అందించాడు. 2011లో వరల్డ్ కప్ గెలిచిన జట్టులో సచిన్ సభ్యుడు కాగా.. కప్‌ని గెలువడంలోనూ తన వంతు పాత్ర పోషించాడు. సచిన్ తన బ్యాట్‌తో ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ బౌలర్లు సైతం వణికించాడు. దివంగత షేన్ వార్న్ నుంచి ముత్తయ్య మురళీధరన్ వరకు అందరూ సచిన్‌ను ప్రశంసించారు. ఏ సమయంలోనైనా మ్యాచ్ గమనాన్ని మార్చగల సత్తా సచిన్లో ఉందని చెప్పారు. అలాగే, పలువురు ప్రముఖ బౌలర్లు సైతం సచిన్‌కు బౌలింగ్ చేయడం కష్టమని పనిగా చెప్పారు. పోటీ జట్లు సచిన్‌ను అవుట్ చేసేందుకు ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించేవి. అవార్డుకు ఎంపికైన సచిన్ టెండూల్కర్‌కు పలువురు క్రికెటర్లతో పాటు అభిమానులు సైతం సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

# విరాట్ విఫలం.. 6 రన్స్‌కే క్లీన్‌బౌల్డ్

స్పోర్ట్స్ న్యూస్,31 జనవరి (క్రాంతి న్యూస్ ): పుష్కరకాలం తర్వాత దేశవాళీలో పునరాగమనం చేసిన టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తీవ్ర నిరాశపరిచాడు. రంజీ మ్యాచ్‌లో రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. యశ్ ధూల్ ఔట్ కావడంతో సెకండ్ డౌన్‌లో క్రీజ్‌లోకి వచ్చిన కోహ్లీ కేవలం 6 పరుగులు చేసి పెవిలియన్‌కు వెనుతిరిగాడు. స్వంగ్వాన్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. దీంతో విరాట్ బ్యాటింగ్ చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్‌ను నిరాశపరిచాడు. అంతకుముందు విరాట్‌ను చూసేందుకు వచ్చిన ప్రేక్షకులతో స్టేడియం పూర్తిగా నిడింపోయింది. కోహ్లీ బ్యాంటింగ్‌కు వస్తుండగా అభిమానులు నినాదాలతో హోరెత్తించారు. అయితే తక్కువ రన్స్‌కే ఔటవడంతో నిరాశతో స్టేడియం నుంచి వెనుతిరిగారు. కాగా, ఢిల్లీ వెంటవెంటనే 4 వికెట్లు కోల్పోవడంతో చిక్కులో పడింది. ప్రస్తుతం 30 ఓవర్లు ముగిసే సరికి 101 రన్స్ చేసింది. మరో 140 పరుగులు వెనకపడి ఉంది.



# ‘ఎల్‌సీయూ’లో భాగం అవ్వాలని ఉంది : నాగ చైతన్య

మూవీ న్యూస్,31 జనవరి (క్రాంతిన్యూస్ ): యువ నటుడు నాగ చైతన్య తన మనసులోని మాటను బయటపెట్టాడు. తమిళ దర్శకుడు లోకేష్ దర్శకత్వంలో వచ్చిన ఎల్‌సీయూ ఫ్రాంఛైజీలో భాగం కావాలనుందని తెలిపాడు. చైతూ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా





చిత్రం తండేల్. సాయి పల్లవి కథానాయికగా నటిస్తుండగా.. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్, బన్ని వాసు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ నేపథ్యంలోనే వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్. రీసెంట్‌గా చెన్నైలో ఈవెంట్‌ను నిర్వహించగా.. ఈ వేడుకకు నటుడు కార్తీతో పాటు దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ హాజరై సందడి చేశారు.అయితే ఈ మూవీ వేడుకలో నాగ చైతన్య మాట్లాడుతూ.. తన మనసులోని మాటను బయటపెట్టాడు. లోకేష్ కనగరాజ్ తనకు ఇష్టమైన దర్శకుడని.. ఆయన దర్శకత్వంలో వచ్చిన ఎల్‌సీయూ ఫ్రాంఛైజీ(ఖైదీ, విక్రమ్, లియో) సినిమాలు అంటే తనకు చాలా ఇష్టమని తెలిపాడు. నాకు ఛాన్స్ వస్తే.. ఎల్‌సీయూ ఫ్యూచర్ ప్రాజెక్ట్(ఖైదీ 2, రోలెక్స్, లియో 2)లలో భాగం కావాలనుందని తెలిపారు.

# ఫౌజీ సెట్స్‌లో ప్రభాస్ ఆతిథ్యం.. హీరోయిన్ ఇమాన్వీ ఫిదా

మూవీ న్యూస్,31 జనవరి (క్రాంతిన్యూస్): గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు



బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న `ఫౌజీ` . ఈ చిత్రంలో ఇమాన్వీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ప్రభాస్ ఇంటి నుంచి పసందైన రుచులతో కూడిన భోజనం సెట్స్‌కు వస్తుంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రభాస్ తన ఆతిథ్యంతో ఊపిరాడకుండా చేస్తాడని ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు చాలా సందర్భాల్లో కూడా చెప్పారు. కాగా ఇప్పుడు ప్రభాస్ ఇంటి విందుకు ఫిదా అయిపోయిన వారి జాబితాలో ఫౌజీ హీరోయిన్ కూడా చేరిపోయింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది.

సెట్స్‌లో బ్రేక్ టైంలో ప్రభాస్ కిచెన్‌లో వండిన హోం ఫుడ్‌ను ఆరగించింది ఇమాన్వీ. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో గ్లింప్స్ షేర్ చేసింది.రుచికరమైన యమ్మీ యమ్మీ భోజనం రుచి చూపించిన ప్రభాస్‌కు ధన్యవాదాలు అంటూ క్యాప్షన్ ఇచ్చింది.

సీతారామం, రాధేశ్యామ్ లైన్‌లో వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫౌజీ సాగనుందట. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమాలు చేస్తున్నాడు.


# సల్మాన్‌తో రెండో చిత్రం



మూవీ న్యూస్,31 జనవరి (క్రాంతిన్యూస్ ): అగ్ర కథానాయిక రష్మిక మందన్నకు చేతినిండా సినిమాలున్నాయి. ప్రస్తుతం తెలుగు, తమిళం, హిందీ భాషల్లో మొత్తం ఐదు సినిమాల్లో నటిస్తున్నదీ భామ. అయితే అవన్నీ తుదిదశ చిత్రీకరణకు చేరుకోవడంతో కొత్త సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నది. తాజాగా రష్మిక మందన్న హిందీలో మరో భారీ ప్రాజెక్ట్‌లో భాగం కానుంది. సల్మాన్‌ఖాన్‌తో ఇప్పటికే ‘సికందర్’ చిత్రంలో నటిస్తున్న రష్మిక..ఆయనతో మరో సినిమాకు ఓకే చెప్పింది. వివరాల్లోకి వెళితే.. షారుఖ్‌ఖాన్ ‘జవాన్’తో హిందీలో బ్లాక్‌బస్టర్ హిట్‌ను సొంతం చేసుకున్నారు తమిళ దర్శకుడు అట్లీ. ఈ విజయంతో బాలీవుడ్ అగ్ర హీరోలు ఆయనతో సినిమాలు చేయడానికి ఉత్సాహంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో సల్మాన్‌ఖాన్‌తో అట్లీ ఓ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఇందులో రష్మిక మందన్న కథానాయికగా ఖరారైందని ముంబయి మీడియాలో వార్తలొస్తున్నాయి.

సల్మాన్‌ఖాన్‌తో దేశం గర్వించబోయే సినిమా తీయబోతున్నానని ఇటీవల దర్శకుడు అట్లీ ఓ ఇంటర్వ్యూలో చెప్పడంతో ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే హైప్ క్రియేట్ అయింది. ఇక సల్మాన్‌ఖాన్, రష్మిక మందన్న జంటగా మురుగదాస్ దర్శకత్వంలో రూపొందుతున్న ‘సికందర్’ మార్చిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# విజయ్ దేవరకొండ కొత్త సినిమా టైటిల్ ఇదేనా.?



మూవీ న్యూస్,31 జనవరి (క్రాంతిన్యూస్): రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ‘వీడీ12’ అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.

అయితే ఈ మూవీ టైటిల్‌కి సంబంధించి నిర్మాత నాగవంశీ నేడు ఒక పోస్ట్ పెట్టాడు. మీ అందరి (విజయ్ అభిమానుల) నిందల తర్వాత.. నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. అయితే నాగవంశీ ప్రకటించడమే ఆలస్యం ఈ సినిమా టైటిల్ ఇదే అంటూ సోషల్ మీడియాలో ఒక పేరు హల్చల్ చేస్తోంది. ఈ సినిమాకు సామ్రాజ్యం అనే టైటిల్ ఖరారు చేసినట్లు తెలుస్తుంది. తన సామ్రాజ్యం కోసం విజయ్ ఏం చేశాడు.. ? అనే స్టోరీతో ఈ మూవీ రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ మూవీ టైటిల్ చాలా కొత్తగా ఉందని ఫ్యాన్స్ చెప్పుకొస్తున్నారు. మరోవైపు ఈ చిత్రంలో పోలీస్‌తో పాటు ఖైదీగా విజయ్ నటిస్తున్నాడని వార్తలు వస్తున్నాయి.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com